# వాస్తవం
డెయిలీ.కామ్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
శనివారం 25.07.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## వైద్య విద్యలో వ్యాపార మాయాజాలం



09

రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణకు ప్రత్యేక బ్యూరోను ఏర్పాటు చేయాలని, ఇందుకోసం పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రెండు, మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సూచించారు.

# రోడ్డు భద్రతకు ప్రత్యేక బ్యూరో

- ఓఆర్ఆర్‌లో ప్రమాదాలు నివారించాలి
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి పెట్టండి
- తరచూ డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు



## రోడ్డు భద్రత, డ్రగ్స్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, జూలై 24 :** రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణకు ప్రత్యేక బ్యూరోను ఏర్పాటు చేయాలని, ఇందుకోసం పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రెండు, మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమ బద్ధీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల కంటే క్రమబద్ధీకరణపై ఎకువ దృష్టి సారించాలని, వాతావరణ మార్పులు, పనివేళలు, రద్దీ సమయాలు, స్థానిక సంస్కృతిని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎకడపడితే అకడ వాహనాలు నిలుపకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకొచ్చేందుకు అవసరమైనచోట అండర్‌పాస్, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. సిగ్నల్స్ దగ్గర ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాలు మూమెంట్ ఉండేలా చూడాలని ఆదేశించారు.తెలంగాణకు చెందిన యువకులు, విద్యార్థులు డ్రగ్స్ తీసుకుంటూ తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను, ఈగల్‌ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్యను ఆదేశించారు. విద్యా సంస్థల్లో క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటన జరిగినా యాజమాన్యాలను బాధ్యులను చేయాలని, క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం

### కఠిన నిబంధనలు తీసుకురావాలి
### సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, జులై 24:** డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## కేంద్ర మంత్రి పదవికి రవ్‌నీత్ సింగ్ రాజీనామా



**ఢిల్లీ:** పంజాబ్ బీజేపీ నాయకుడు రవ్‌నీత్ సింగ్ బిట్టూ కేంద్ర రైల్వే, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. రవ్‌నీత్ సింగ్ రాజీనామాను తక్షణమే అమల్లోకి వచ్చేలా ఆమోదించారు. 2024 నుంచి రవ్‌నీత్ కేంద్ర మంత్రిమండలిలో కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది (2027) పంజాబ్‌లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడానికే ఆయన తన కేంద్ర మంత్రి పదవిని వీడినట్లు సమాచారం. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీ చేయబోతున్నట్లు తెలుస్తోంది. రాజీనామా చేయడానికి ఒక రోజు ముందు (గురువారం), ఆయన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు ఓ లేఖ రాశారు. పంజాబ్ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయా లని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉన్న సమ స్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆ లేఖలో కోరారు. పంజాబ్ ఆర్థిక వృద్ధికి, కనెక్టివిటీకి ఈ రైల్వే ప్రాజెక్టులు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.

## రాహుల్ ఢిల్లీలో ధర్నా చేస్తే..
## నల్లమల పులి కొడంగల్‌లో పడుకుంది

### సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఎద్దేవా

**హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీ ప్రధాని మోదీతో మాట్లాడుతుంటే ఈ కేటుగాడు ఎందుకు ఉలిక్కిపడుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తాము ధర్నా కోసం వస్తుంటే కాంగ్రెస్ నేతలు తమ కారుకు అడ్డం పడ్డారని తెలిపారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . ఢిల్లీలో రాహుల్ గాంధీ ధర్నా చేస్తే.. నల్లమల పులి కొడంగల్‌లో పడుకుందని ఎద్దేవా చేశారు. ఆడపిల్లల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.ఎలాంటి రాజకీయం చేయకుండా యువతకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ముందుగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. యువతకు భేషరతుగా క్షమాపణ చెప్పి కేసులు కొట్టివేయాలని అన్నారు.రాజ్యసభలో కొట్లాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలు బయల్దేరారని తెలిపారు. బీఆర్ఎస్ ఎంపీలకు కాంగ్రెస్ ఎంపీలు అడ్డం వచ్చారని పేర్కొన్నారు. మేం ఇక్కడికి వస్తుంటే కాంగ్రెస్ నేతలు మాకు అడ్డం వచ్చారని అన్నారు. మేం మోదీతో కొట్లాడుతుంటే ఈ కేడీగాడు ఎందుకు ఉలిక్కిపడుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. యూత్ కాంగ్రెస్ నేతలు తమ కారుకు అడ్డం పడ్డారని చెప్పారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ధర్నా చేస్తే.. నల్లమల పులి కొడంగల్‌లో పడుకుందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నీ బిడ్డను ఆ పిల్లలను కొట్టినట్లు కొడితే ఊరుకుంటావా అని ప్రశ్నించారు.దేశమంతా ధర్మేంద్ర ప్రధాన్




రాజీనామా కోరుకుంటుందని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్, కేటీఆర్‌ది తప్పు అని అంటున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిని నిద్రలో లేపినా కేసీఆర్, కేటీఆర్ అంటున్నాడని అన్నారు. నాపై మాట్లాడిన దానికి నువ్వు రుజువు చేస్తే ఇందిరా పార్క్ దగ్గర నన్ను ఉరితీయ్ అని సవాలు విసిరారు. మోదీని బెదిరించే దమ్ము నీకు లేదు.. మోదీని బెదిరిస్తే నిన్ను జైలులో పెడతారని భయపడుతున్నావని అన్నారు. మోదీని గల్లా పట్టి కొట్లాడే దమ్ము మాకు ఉందని స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఆందోళనకు రాజకీయ నాయకులను దూరంగా పెట్టండని సూచించారు. రాజకీయ నాయకులు వస్తే మోదీ దాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని చెప్పారు.రాజకీయ నాయకుడి కొడుకు అత్యా చారం చేస్తే బెయిల్ వచ్చింది.. కానీ సామాన్యుడికి మాత్రం న్యాయం జరగడం లేదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఏం లాభం లేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణం కోసం బయల్దేరిన్నాడు.. అవహేళన చేశారని గుర్తుచేశారు. 14 ఏళ్లు చావుకు, కేసులకు భయపడకుండా పోరాటం చేశారని తెలిపారు.

## ఒకేసారి మూడు నెలల బియ్యం

### ఆగస్టు 1 నుంచి పంపిణీకి చర్యలు



**హైదరాబాద్:** ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రప్రభుత్వం మరోమారు నిర్ణయించింది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు సంబంధించిన రైస్‌ను లబ్ధిదారులకు ప్రభుత్వం ఒకేసారి ఇవ్వనున్నారు. దీని కోసం జిల్లా పౌరసరఫరా అధికారులు రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా ప్రక్రియను చేపట్టారు. ఆగస్టులో మూడు నెలలకు సంబంధించిన బియ్యాన్ని రేషన్‌కార్డు దారులకు ఇవ్వనున్నారు.మహబూబాబాద్ జిల్లాలోని 18మండలాల్లో 558 రేషన్ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీనెల 5,200 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. దీనికి గాను ప్రతీనెల 1 నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంటాయి. కానీ, ఆగస్టులో మాత్రం 22 రోజు లు షాపులు తెరిచి ఉంటాయని పౌరసరఫరా అధికారులు తెలిపారు. ఓటీపీ, ఎఫ్ఆర్ఎస్ విధానంలో బియ్యం పంపిణీ జరుగుతుంది. జిల్లాలో 2,78,712 రేషన్ కార్డుల్లో 8, 23,423 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి గాను ప్రతీ ఒక్కరికి 6 కిలోల చొప్పున 18 కిలోల బియ్యం అందజేయనున్నారు.

# కౌలు రైతులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

**-గుర్తింపు కార్డులు ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి రైతు సంఘాల వినతి**

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి: జూలై 24**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు అవుతున్నా, గత అసెంబ్లీ ఎన్నికల్లో కౌలు రైతులకు ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయలేదని రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు కౌలు రైతుల సమస్యలపై వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి రైతు సంఘాల నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలి వ్యవసాయంలో అత్యధిక శ్రమ చేసే కౌలు రైతులకు రాష్ట్ర, కేంద్ర పథకాలు అందడం లేదు. పెట్టుబడి భారం ఒక ఎకరానికి రూ.15 వేల నుంచి రూ.25 వేలు కౌలు చెల్లించి, పెట్టిన పెట్టుబడి కూడా రాక ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. 2011 చట్టం అమలు భూ అధికృత సాగుదారుల చట్టం ఉన్నా కౌలు రైతులకు ఉపయోగం లేదు. ఇన్ పుట్ సబ్సిడీ విత్తనాలు, యూరియా, ఋూ్రా కొనుగోలుకు మీసేవ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు భూ యజమానులు సహకరించడం లేదు. పంట నష్టం అతివృష్టి, అనావృష్టి సమయాల్లో పంట నష్ట పరిహారం కౌలు రైతుకు అందడం లేదు. సగటున ప్రతి కౌలు రైతు 6 నుంచి 7 ఎకరాలు సాగు చేస్తున్నారని, 1 నుంచి 2 ఎకరాలు ఉన్న పేద రైతులు కౌలుకు తీసుకొని మరింత పేదరికంలోకి వెళ్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.



ఇప్పటికైనా కౌలు రైతుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్,ఏఐబీకేఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, అఖిలభారత కిసాన్ సంఘటన్ కన్వీనర్ సుధమల్ల భాస్కర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఓదెల రాజయ్య,ఏఐకేఎస్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పాల్గొన్నారు.



## తెలంగాణ జలసిరి పోస్టర్లను ఆవిష్కరించిన జైపూర్ ఎంపీడీవో, ఎంపీఓ

**వాస్తవం , జైపూర్, జూలై 24**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ జలసిరి పోస్టర్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టి భవిష్యత్తును కాపాడాలని కోరడం జరిగింది. ఇంకుడు గుంతల ఏర్పాటు మరియు ఫామ్ పాండ్ వలన భూగర్భ జలాల మట్టం పెరగడానికి సహాయపడుతుంది. ఊట కుంటలు ఏర్పాటు మరియు బోరు బావుల రీఛార్జ్ వలన భూగర్భ జలాలు మరియు బోరుబావులు, చేతిపంపుల్లో నీటిమట్టము పెంచడంతోపాటుగా, వర్షపు నీరు వృధా కాకుండా నేరుగా భూమిలోనికి చేరి బోర్ల నీటిమట్టం పెరుగుతుంది. ఇట్టి జలసిరి వాల్ పోస్టర్స్ లను అన్ని గ్రామ పంచాయతీ లో గల ప్రధాన కూడల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయలో అంటించి ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం చేయించాలని పంచాయతీ కార్యదర్శులను అదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సత్యనారాయణ, ఎంపిఓ శ్రీపతి బాపురావు , ఏపీవో బాలయ్య , జైపూర్ గ్రామ సర్పంచ్ కూన భాస్కర్, పంచాయతీ కార్యదర్శి బి.ఉదయ్ కుమార్ మరియు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది ఇంద్రావతి, తిరుపతి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఉద్యమకారుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ప్రజా ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలి..జెఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్**

**వాస్తవం, హైదరాబాద్, జూలై 24:**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ (జీవో నెం. 679) షెడ్యూల్‌లో భాగంగా అమరవీరుల స్మారక చిహ్నం (అమరదీపం) వద్ద జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు చీకట్ల శ్రీనివాస్, జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డిల ఆదేశాను సారం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, డాక్టర్ కానుగంటి రాజుల ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, ఎస్. రాములు నాయక్‌లను కలిసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం వినతిపత్రం అందించారు.

**ప్రధాన డిమాండ్లు:**

తెలంగాణ మీడియా చానల్స్, పత్రికల రక్షణ కొరకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని,జర్నలిస్టులగా గుర్తింపు పొందిన ప్రతి ఒక్కరికి 250 గజాల నివాస స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వడంతో పాటు, ఉచిత రవాణా సౌకర్యం, పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్య, కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టుల కుటుంబ ఆరోగ్య రక్షణ కొరకు ప్రత్యేక సదుపాయం, అర్హులైన జర్నలిస్టులకు పెద్ద మధ్య చిన్న పత్రికలు అనే తేడా లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలనే డిమాండ్లను చేర్చడం జరిగింది. ఈ ప్రక్రియ మొత్తాన్ని ప్రజా ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**కమిటీ భరోసా:**

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కోదండ రామ్, రాములు నాయక్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఉద్యమంలో చురుగ్గా పాల్గొని రాష్ట్రాన్ని సాధించారని, వారి ప్రతి డిమాండ్ అత్యంత సమంజసమైనదని పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో రికార్డ్ చేసిన ఆధారాల ద్వారా ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూస్తామని, విజ్ఞప్తులన్నింటినీ క్రోడీకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సమాచార కమిషనర్ ముకుంద రెడ్డిలకు నివేదిస్తామని స్పష్టం చేశారు. కమిటీని కలిసిన





వారిలో జెఎస్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కడారి బాలేశం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, ప్రసాద్ రాజులు పాల్గొన్నారు.

## ఓటరు హక్కులను పరిరక్షించాలి

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా**

ఓటరు జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని 60వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆరోపించారు. 60వ డివిజన్‌లో చేపట్టిన ఓటరు నమోదు, సవరణ కార్యక్రమాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా రూపొందించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు తమ ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో కీలకమని తెలిపారు. ఓటు హక్కును హరించే ఎలాంటి చర్యలనైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రధాన ద్వారం ముందు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిసె సదానందం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనలో ఆయన కేటీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ న్యాయవాదులు నడిగోట్ల హరికృష్ణ, నాగరాజు, సుంకపాక నవీన్, బొడ్డు గంగరాజు, పొత్తూరు జనార్దన్, మల్లేష్, అజయ్,బూర సరిత, నాగరాజు పాల్గొన్నారు.

# కాటారం పీహెచ్‌సీని సందర్శించిన డా. శ్రీదేవి

**-మాతృ ఆరోగ్య సేవలు, వర్షాకాల వ్యాధుల నివారణపై అధికారుల సమీక్ష**

**వాస్తవం - కాటారం**

మాతృ ఆరోగ్యం, పోషణ అధికారి డా. శ్రీదేవి శుక్రవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాతృ ఆరోగ్య సేవల అమలును సమీక్షించారు. గర్భిణీలకు అందుతున్న సేవలు, ఏఎన్‌సీ నమోదు, పరీక్షలు, పోషకాహార కార్యక్రమాలపై ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.గర్భిణీలందరూ 12 వారాల్లోపు ఏఎన్‌సీ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే క్రమం తప్పకుండా ఏఎన్‌సీ, ల్యాబ్ పరీక్షలు నిర్వహించి ఐఎఫ్ఏ మాత్రల పంపిణీని పర్యవేక్షించాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయి



డ్ వంటి వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. మౌనిక, డా. హారిక, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, హెచ్‌వీ సరళ, నవీన్, మెర్సీ రాణి, ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

## జనగామ గ్రామంలో విద్యా సంస్థలు బంద్



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

నీట్ ప్రశ్న పత్రం లికేజ్‌పై నిరసన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కత్రాల మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలు బంద్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మారిశెట్టి పద్మ తిరుపతి మాట్లాడుతూ, రాహుల్ గాంధీపై జరుగుతున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ప్రతిపక్ష స్వరాన్ని అణిచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దుర్గం వెంకటస్వామి, వార్డు మెంబర్ భూతం తిరుపతి ,నాయకులు పాల్గొన్నారు.

## కోటపల్లి మండలంలో 108 వాహనాల ఆకస్మిక తనిఖీ

**వాస్తవం: చెన్నూర్ ఆర్సీ**



కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం రోజున చెన్నూర్ కోటపల్లి భీమారం మండలాలకు చెందిన 108 అంబులెన్స్, అమ్మఒడి ,పశు సంచార వైద్య అంబులెన్స్ వాహనాలను 108 ప్రధాన కార్యాలయ ప్రత్యేక ప్రధాన తనిఖీ అధికారి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం చేత ఆకస్మిక తనికీ చేశారు. వాహనాలలో ఉన్న వైద్య పరికరాలు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పలు రికార్డులను , వాహనాల్లో ఉన్న మందులను పరిశీలించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వాహనాలు పూర్తిస్థాయిలో ఆన్లైన్‌తో అను సంధానం కావడంతో వర్షాకాలం కావడంతో ఆన్లైన్ సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వాహనంలో ఏవైనా సాంకేతికపరమైన సమస్యలు ఉంటే జిల్లా అధికా రులకు తెలియజేసి సమస్యలను పరిశీలించుకోవాలని వాహనాల సిబ్బందికి సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ ఉమ్మడి జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ సాగ్రమాట్ ,మంచిర్యాల 108 జిల్లా మేనేజర్ కొండలరావు, పలు వాహనాల సిబ్బంది పాల్గొన్నారు.

## బల్క్ ల్యాండ్ సమస్యల సర్వే త్వరగా పూర్తి చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**వాస్తవం : భూపాలపల్లి:** జిల్లాలో బల్క్ ల్యాండ్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాల యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న బల్క్ ల్యాండ్ సమస్యలను గ్రామాల వారీగా సర్వే చేసి నివేదికలు సమర్పించాలని, వాటి ఆధారంగా నోటీసులు జారీ చేసి సమస్యల ను పరిష్కరించాలని సూచించారు. రీ-సర్వేలో బల్క్ ల్యాండ్ సమస్యలు ఉన్న గ్రామాల కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. సాధాబైనామా కింద జిల్లాలో 39,300 దరఖా స్తులు అందగా, 26,698 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించి పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

### విద్యార్థి యువజన సంఘాల డిమాండ్

**వాస్తవం : గోదావరిఖని**



నీట్ పరీక్ష పత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఢిల్లీలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థి యువతను పైన అమానుషంగా లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని జూలై 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాల్లో విజయవంతం అయ్యిందని AISF జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గాప్రసాద్ కొంటు సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీట్ సీబీఎస్సీతో పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్ష పత్రాలు లీకై పోవడం సర్వసాధారణమై పోయాయని తద్వారా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని మండిపడ్డారు నీటు పరీక్షల పత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ యావత్ దేశ విద్యార్థులు యువత ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఏకమై గొంతెత్తి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉంటే ఇప్పటివరకు దీనిపై ప్రధానమంత్రి మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు .కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్నకొండ సాయి ఆజాద్ తడిగొప్పుల అనుప్ సాయి అభి గోడిసెల ప్రణీత్ డివైఎఫ్ఐ నాయకులు ముగిలిచల్ల సురేష్ వీర సూర్య సత్య విష్ణు జీవన్ తదితరులు పాల్గొన్నారు

# చర్లలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

### బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ

**చర్ల : వాస్తవం**





బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను చర్ల బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చర్ల బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 100 మంది రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి, పారిశ్రామిక రంగ విస్తరణ, ఐటీ ప్రగతి మరియు యువతకు ఉపాధి కల్పనలో కేటీఆర్ గారు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రపంచస్థాయి ఐటీ కంపెనీలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయంటే అది ఆయన చొరవే అన్నారు. సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు కేటీఆర్ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. గులాబీ అధినేత కేసీఆర్ గారి నాయకత్వంలో, కేటీఆర్ మార్గదర్శకంలో బీఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని ఘన విజయాలు సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, తోటపల్లి మాధవరావు, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, కొంబత్తిని రాంబాబు, గోరింట్ల వెంకటేశ్వరరావు, బొజ్జ సాయి, ప్రణయ్, బేతంచర్ల నర్సవేణి, ఉప్పరి గూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, పెద్ద ముసీలేరు సర్పంచ్ బెండ బోయిన సుహాసిని, తేగడ సర్పంచ్ మురళి, పాశిగంటి సంధ్య,పాశిగంటి సంతోష్,కవ్వాల రాము,సింగ సంతోష్, రావుల కిషోర్,ఎడ్ల రామదాసు,తెల్లం లక్ష్మీనారాయణ,మామిడి రాజు, బట్ట కొమరయ్య,గుమ్మల నరేంద్ర,గుమ్మల సత్యనారాయణ, దుబ్బ సమ్మయ్య,సాదిక్,గాదంశెట్టి కిషోర్,సృజన్,కుకడపు సాయి,ఎర్రావుల ప్రేమ్,వంకాయల వినోద్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

### రాజన్న సిరిసిల్లలో ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం

### ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**వాస్తవం : సిరిసిల్ల**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నిరసనగా ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం అయిందని తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ.... నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని, సుమారు 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి 2026 వరకు మొత్తం 142 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి, వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సింది పోయి వారిపైనే అణచివేత ధోరణిని అవలంబిస్తోందని మండిపడ్డారు. నీట్ పరీక్షలను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన, విశ్వసనీయమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం,లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే చర్య అని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ కర్కశమైన బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించిన ఆయన,నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విద్యాసంస్థల బంద్ విజయవంతం కు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట అధ్యక్షులు అంగురి రంజిత్ మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జశ్వంత్,సాయితేజ,రాకేష్,హరీష్,వివేక్,స్నేహిత, సంజన,హరిణి,విద్య,మని,ప్రదీప్,రామ్,పాల్గొన్నారు.

### స్వచ్ఛ రామగుండంలో భాగంగా

# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన

### కార్పొరేటర్ నెలకంటి రాము



**వాస్తవం : గోదావరిఖని**

38 వ డివిజన్ లోని అంబేద్కర్ నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త పై డివిజన్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వర్షాకాలంలో వ్యాధులు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుందని పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు లేనియెడల వ్యాధులు వ్యాపించి ప్రమాదం ఉందన్నారు ముఖ్యంగా దోమల వల్ల డెంగ్యూ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు ఈ వర్షాకాలంలో మన పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకొని ప్రజలందరూ అనారోగ్యాల గురి కాకుండా ఉండాలన్నారు అందువల్లనే శానిటేషన్ దోమల ఫాగింగ్ ప్రతి ఒక్కటి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలందరూ మమేకమై ఈ యొక్క స్వచ్ఛ రామగుండం డివిజన్ అవుతుందని ఇంటింటికి తిరుగుతూ డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది డెంగ్యూ వ్యాధి అనేది ఒక ప్రమాదకరమైన జబ్బు దోమలు దోమ కాటు వల్ల ప్రాణాలు పోయే పరిస్థితులు ఎన్నో చూసాం పెద్దలు చిన్నపిల్లలు ఆరోగ్యం అంతగా ఉండాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్వైజర్ యూసఫ్ వర్డ్ ఆఫీసర్ సాయి కృష్ణ సిబ్బందిపాల్గొన్నారు.

### పీచర,ధర్మారం గ్రామాలలో

# డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణ చందా మండలంలోని జాతీయ కీటక జనిత నియంత్రణ విభాగంలో భాగంగా పీచర, ధర్మారం గ్రామంలో డ్రై డే ఫ్రైడే యొక్క ఆవశ్యకత తెలుపుతూ వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను అరికట్టడం, దోమల ఉత్పత్తిని నివారించడం ప్రధాన ఉద్దేశమని దీనిలో భాగంగా, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత తెలుపుతూ, పరిసరాలను పొడిగా ఉంచడంతో పాటు దోమలను నియంత్రించడానికి పర్యావరణ, జీవ సంబంధ, రసాయన పద్ధతులు ఉంటాయని ఇవి నిర్వహిం చడం వలన దోమల బెడద తగ్గి, ఇండ్లలోని కుండలు పాత టైర్లు,ట్యాంకులు, కూలర్లు లలో నీరు కాళీ చేసి శుభ్రం చేయించడం తో పాటు గ్రామాలలోని డ్రైనేజీల వెంబడి మురికి నీరు నిలువ ఉండకుండా తీయించి బయోటెక్ స్ప్రే చేయించడం జరిగిందని లక్ష్మణ చందా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సహాయకుడు శివకృష్ణ గౌడ్ తెలిపారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# పక్క బస్తీకి రోడ్డు... హరిజన బస్తీకి ఎందుకు లేదు



### వివక్షకు గురిచేస్తున్నారని గ్రామస్థుల ఆవేదన

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్,గాజులరామారం లో ఒకే గ్రామంలో పక్కనే ఉన్న బస్తీలో రోడ్డు వేసి,నిన, మొన్న కొత్తగా ఏర్పడ్డ కాలనీలకు సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తూ, హరిజన బస్తీని మాత్రం పూర్తిగా విస్మరించడం దారుణమని గాజులరామారం హరిజన బస్తీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ బస్తీకి రహదారి నిర్మించాలని ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పక్కనే ఉన్న ఇతర బస్తీల్లో కొత్త రోడ్లు వేస్తూ, తమ బస్తీని మాత్రం ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టడం ఎందుకని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఒకే గ్రామం, ఒకే డివిజన్ పరిధిలో ఉండి కూడా అభివృద్ధి పనుల్లో ఈ విధమైన తేడా ఎందుకు చూపుతున్నారని నిలదీస్తున్నారు.గాజులరామారం పేరుతో డివిజన్ ఉండి, నియోజకవర్గంలోనే అత్యంత పాత గ్రామంగా గుర్తింపు పొందిన ప్రాంతమైనప్పటికీ, హరిజన బస్తీకి కనీస సీ సీ రోడ్డు కూడా వేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. పొద్దున్నే స్కూల్లకు, ఆఫీసులకు,డ్యూటీలకు వెళ్ళే ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గతంలో ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన నాయకుడు, ప్రస్తుతం అధికార పార్టీలో కీలక నాయకుడిగా ఉన్నప్పటికీ తమ సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే బస్తీలోకి వచ్చి హామీలు ఇచ్చి,ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజలను పూర్తిగా మరిచిపోతున్నారని ఆరోపించారు. “మేము ఎస్సీ (హరిజన) బస్తీలో నివసిస్తున్నందుకే మా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదేమో” అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పక్క బస్తీలకు వెంటనే రోడ్లు నిర్మిస్తే, తమ బస్తీ విషయంలో మాత్రం సంవత్సరాలుగా జాప్యం ఎందుకు జరుగుతుంది అని ప్రశ్నిస్తున్నారు.ఈ సందర్భంగా బస్తీ పెద్దలు, మహిళలు, యువకులు కలిసి తమ సమస్యను ప్రభుత్వానికి,ప్రజాప్రతినిధులకు మరో సారి విజ్ఞప్తి చేశారు. మాకు ప్రత్యేక సౌకర్యాలు అవసరం లేదు రాజ్యాంగం కల్పించిన సమాన హక్కుల ప్రకారం ఇతర బస్తీల మాదిరిగానే కనీస రహదారి సౌకర్యం కల్పించండి. మమల్ని రెండో తరగతి పౌరులుగా చూడవద్దు అని వారు కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం, జివెచ్ఏంసి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి హరిజన బస్తీకి సీ సీ రోడ్డు నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. అధి . కారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు:డా.బి.ఆర్. అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడుముత్యపాగ సహదేవ్ హరిజన బస్తీ సీ సీ రోడ్డు సమస్యను పలుమార్లు సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ఏం ఎల్ ఏ కె.పి.వివేకానంద్‌కు ఎన్నో సార్లు వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదు, అలాగే జి ఎచ్ ఏం సి డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని డా. బి.ఆర్. అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు ముత్యపాగ సహదేవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

**వినతిపత్రాలు సమర్పించినా అధికారులు హామీలకే పరిమితం**

**స్థానిక బస్తీ నాయకులు ముత్యపాగ నర్సింగ్ రావ్**

బస్తీ ప్రజలు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు హామీలకే పరిమితమవుతున్నారని, సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు కనిపించడం లేదని ఆయన విమర్శించారు. పక్కనే ఉన్న ఇతర బస్తీల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండగా, హరిజన బస్తీని మాత్రం నిర్లక్ష్యం చేయడం పట్ల స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులకు అనుగుణంగా అన్ని ప్రాంతాల మాదిరిగానే హరిజన బస్తీకీ సీ సీ రోడ్డు, వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని,లేకపోతే గ్రామ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేఎడతామని హెచ్చరించారు .





## ప్రాథమిక పాఠశాలలను కాపాడేందుకు జీవో 25 ను సవరించాలి

### టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్

**వాస్తవం : సిరిసిల్ల**

ఉపాధ్యాయ రేషనలైజేషన్ జీవో 25 వల్ల ప్రాథమిక విద్య తీవ్రంగా నష్టపోతోందని, తక్షణమే దీనిని సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కోనరావుపేట మండలంలోని వివిధ పాఠశాలలను జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాజెంగి విష్ణు, సుల్తాన్ రాజులతో కలిసి రమేష్ క్షేత్రస్థాయిలో శుక్రవారం సందర్శించి ఉపాధ్యాయ,విద్యా రంగ సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రస్తుత రేషనలైజేషన్ నిబంధనల వల్ల సింగిల్ ఉపాధ్యాయ పాఠశాలలు, 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండటంతో విద్యార్థులు వెనుదిరిగే పరిస్థితి ఏర్పడిందని, ప్రాథమిక పాఠశాలలు బలోపేతమైతేనే ఉన్నత తరగతులు బలపడతాయని పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత సంవత్సరం పదోన్నతులు పొందినప్పటికీ నేటికీ ఎస్‌జీటీలుగానే కొనసాగుతున్న సుమారు 42 మంది ఉపా



ధ్యాయులను వెంటనే హైస్కూళ్లకు కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి అవసరమైతే విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఖాళీల మేరకు నూతన నియామకాలు జరపడంతో పాటు, ఈహెచ్ఎస్ సమస్యలు, పీఆర్సీ, డీఏ బకాయిలు మరియు ఆగస్టు మొదటి వారంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తగిన ప్రాతినిధ్యం చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ,మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాజెంగి విష్ణు, సుల్తాన్ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ గోలి రాధకిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్

**వాస్తవం : అమీన్ పూర్**

అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు ఎన్ ఎస్జీ యువసేన సభ్యుల సమక్షంలో మాజీ మంత్రివర్యులు,సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో, పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి పథంలో నడిపించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో దేశాల నుంచి భారీ పెటుబడులను తెలంగాణకు రప్పించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడని కొనియాడారు. కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు



జరుపుకుంటూ, ప్రజలకు మరింత సేవ చేసేలా దేవుడు ఆయురా రోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్ఎస్జీ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవయవదానం మహాదానం

### ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

### పంతకాని సమ్మయ్య



**వాస్తవం : కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐ, ఆర్గాన్ అండ్ బాడీ డొనేషన్ అవేర్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాటారం మండల కేంద్రంలో అవయవదాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్యతో కలిసి అసోసియేషన్ ప్రతినిధులు సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు,అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సందర్భంగా పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ అవయవదానం మహాదానమని, ఒక వ్యక్తి మరణా నంతరం లేదా జీవించి ఉన్నప్పుడే అవసరమైన రోగులకు అవయవాలు, కణజాలాలను దానం చేయడం ద్వారా పలువురికి ప్రాణదానం చేసినట్లవుతుందని అన్నారు. అవయవదానంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందించారు.మండల కమిటీల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.వచ్చే నెల 3వ తేదీన నిర్వహించనున్న ఐ, ఆర్గాన్ అండ్ బాడీ డొనేషన్ వన్ డే వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం ప్రాణదానమైతే, మరణానంతరం అవయవదానం ద్వారా మరెందరికో కొత్త జీవితం అందించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండెల భూమన్న, ఉపాధ్యక్షుడు కొండపాక సాంబయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి డా. జె.సి. రాజు ఆరుముల్ల, ఆత్మకూరి కుమార్ యాదవ్, జాయింట్ సెక్రటరీ జి. రాజతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వీటీఏడీఏ పనులను వేగవంతం చేయాలి

**గడువులోగా ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలి**

**గుడి చెరువు సుందరీకరణ తుది దశ పనులు**

**పూర్తి చేయాలిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వీటీఏడీఏ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**వాస్తవం ; వేములవాడ**

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు బండ్ పార్క్ అభివృద్ధి, సుందరీకరణ, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, 80 ఫీట్ల రహదారి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం దశల వారీగా చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆర్చ్, తదితర తుది దశ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధంగా చేయాలని ఆదేశించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిలో వేగం పెంచాలని సంబంధిత





అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్శనలో ఆర్ డి ఓ కెఎస్ బి కుమారి, ఆర్ అండ్ బీ ఎస్ఈ భీమ్లా, ఈఈ నరసింహ చారి, పర్యాటక శాఖ ఎస్ఈ సరిత, ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, ఉన్నారు.

# అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిలో ప్రతి పనికి గడువు**

**విధించి నిర్మాణాలు చేపట్టాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌లి**

**వీటీఏడీఏ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ఎన్పీడీసీఎల్, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రతి పనికి గడువు నిర్ణయించి. పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. శ్రీ రాజ రాజేశ్వర ఆలయానికి చెందిన నూతన గోశాల స్థలం కేటాయింపు, మిగతా పనుల పురోగతిని రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో తుది దశ



పనులను త్వరితగతిన చేయాలని సూచించారు. టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై మున్సిపల్, పర్యాటక శాఖ అధికారులకు సూచనలు చేశారు. శ్రీ బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రహదారి నిర్మాణం, ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణం, ఇతర పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డిఓ కె ఎస్ బి కుమారి, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, పర్యాటక శాఖ ఎస్ ఈ సరిత, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఎన్పీడీసీఎల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## సమాజ సంస్కరణకు సాహితీవేత్త జాషువా వర్ధంతి



**వాస్తవం : వేములవాడ**

సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 55వ వర్ధంతి కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ...ఆధునిక తెలుగు సాహితీ చరిత్రలో సామాజిక అసమానతలు, కుల వివక్షపై తన కలంతో తిరగబడిన అగ్రశ్రేణి పద్య కవి 'మహాకవి' గుర్రం జాషువా అని, నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల వంటి బిరుదులు పొందిన ఆయన పేదరికాన్ని అంటరానితనాన్ని అనుభవించి వాటిని తన కవితా ఆయుధాలుగా మలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ కవచం

**ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా ధరించండి**

**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు ముఖ్యంగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు జరిమానాలు విధించడమే లక్ష్యంగా పని చేయడం లేదని ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడడమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే కార్లు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు సామాజిక మాధ్యమాల్లో లేదా ఇతర మార్గాల్లో "గల్లీ ల్లో తిరిగితే హెల్మెట్ అవసరం లేదు", "చిన్న దూరానికి వెళ్తే హెల్మెట్ పెట్టుకోనవసరం లేదు" వంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రమాదం ఎక్కడ ఎప్పుడు జరుగుతుందో ఎవరూ చెప్పలేరని చిన్న దూరం ప్రయాణం లోనూ ప్రాణాంతక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే ప్రమాదాల్లో తలకు తీవ్రగాయాలు కావడంతో పాటు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోతున్నాయనన్నారు ట్రాఫిక్ నిబంధనలు నగరంలోని ప్రధాన రహదారులకే కాకుండా ప్రతి రహదారి ప్రతి వీధిలో సమానంగా అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. జరిమానాల భయంతో అయినా హెల్మెట్ ధరించే అలవాటు చేసు




కుంటే చివరకు అదే వారి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. పాల ప్యాకెట్ తీసుకురావడానికి సమీప దుకాణానికి వెళ్లడానికి లేదా చిన్న పని కోసం మాత్రమే వెళ్తున్నామని భావించి హెల్మెట్ ధరించకుండా ప్రయాణించ వద్దని సూచించారు ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు కూడా రక్షణగా నిలుస్తుందని అన్నారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలి ప్రజల ప్రాణాలను కాపాడటమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో వైభవంగా వరుణ యాగం

వాస్తవం : అమీన్ పూర్

తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, సుభిక్షంతో జీవించాలని ఆకాంక్షిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం వరుణ జపం, వరుణ హోమం, వరుణ యాగం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దేవనాదం, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్ మరియు వారి బృందం వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. యాగంలో భాగంగా ప్రత్యేకంగా 108 పవిత్ర కలశాలను ప్రతిష్ఠించి వరుణ జపం, వరుణ హోమం, రుద్రాభిషేకాలు, కలశాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు పూర్ణాహుతి నిర్వహించి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఈఓ దేవనాదం మాట్లాడుతూ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగానే బీరంగూడ గుట్ట దేవాలయంలో వరుణ యాగాన్ని నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి సమతుల్యత నెలకొని సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని సంకల్పించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, నాల్గవ శతాబ్దానికి చెందిన చారిత్రాత్మక పుణ్యక్షేత్రమైన బీరంగూడ గుట్టలో స్వామివారి అనుగ్రహంతో రాష్ట్రం సు



భిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యాలు కలగాలని సంకల్పించి వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి భక్తుడిపై స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**ఢిల్లీలో విద్యార్థుల శాంతియుత ప్రదర్శన పై**

**పోలీసుల దాడిని ఖండించండి**

**వేములవాడ లో బంద్ విజయవంతం**

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కడారీ శివ**




వాస్తవం: వేములవాడ

స్ఎఫ్ఐ వేములవాడ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కడారి శివ మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నా పత్రం లీకేజీ వలన 20 మందికి పైగా విద్యార్థులు మరణించారు. దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని యావత్ దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించక పోవడం సిగ్గుచేటు. గత 20 రోజులు గా దేశ రాజధాని ఢిల్లీలో నిరసన దీక్షలు చేపట్టిన విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ప్రశాంతంగా నిర్వహిస్తుంటే శాంతియుతంగా సాగుతున్న విద్యార్థుల ప్రదర్శనపై రాళ్ళు విసిరి లాటి చార్జీ, టియర్ గ్యాస్ ప్రయోగం, రబ్బరు బుల్లెట్లు వినియోగం, వాటర్ కాన్వాయ్ లను ఉపయోగించి చేసిన హింసాత్మక దాడుల్లో వందలాది మంది విద్యార్థులతో పాటు వారి తల్లి తండ్రులు, ఉద్యమ కార్యకర్తలు తీవ్రంగా గాయపడిన తీరును, అనేక మంది పై తప్పుడు కేసులు పెట్టి , అక్రమంగా అరెస్టు చేసిన తీరును నిరసిస్తూ బంద్ చేపట్టడం జరిగిందని తెలిపారుకేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంపన్న వర్గాల కు విద్యను దారాదత్తం చేసి, అశాస్త్రీయ విద్యా వ్యవస్థను నెలకొల్పుటకు కుట్రలో భాగంగానే ప్రశ్న పేపర్ల లీకేజీ అని దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులకు దాడి చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, హరీష్, స్నేహిత, పల్లవి, పాల్గొన్నారు.

## సిరిసిల్లలో మానస చిల్డ్రన్స్ హాస్పిటల్ తనిఖీ



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మానస చిల్డ్రన్స్ హాస్పిటల్లో రోగుల నుండి అధిక వైద్య ఛార్జీలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల కమిటీ శుక్రవారం ఆసుపత్రిని తనిఖీ చేసింది. తనిఖీ సందర్భంగా ఆసుపత్రిలో అమలవుతున్న చికిత్స విధానాలు, రోగులకు జారీ చేసిన బిల్లులు, వసూలు చేసిన వైద్య ఛార్జీలు, సంబంధిత రికార్డులు ఇతర పత్రాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. అలాగే ఆసుపత్రి యాజమాన్యం నుండి వివరణలు తీసుకొని, అవసరమైన వివరాలను సేకరించారు. ఈ పరిశీలన అనంతరం సంబంధిత అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ తనిఖీలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగేందర్ బాబు, డాక్టర్ సౌమ్య, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు నగదు ప్రోత్సాహం



వాస్తవం : హుస్నాబాద్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హుస్నాబాద్ డిపో లో మేనేజర్ వెంకన్న ఆధ్వర్యంలో జూన్ మాసంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్ ( కే ఎం పి ఎల్ )మరియు కండక్టర్ల కి (ఈ పీ కే )నగదు ప్రోత్సాహంతో పాటుగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ... జూన్ మాసంలో అత్యధిక కె.ఎం.పి.ఎల్, ఈ పీ కే తీసుకువచ్చిన డ్రైవర్, కండక్టర్ల ను హుస్నాబాద్ డిపో ఉద్యోగులందరూ ఆదర్శంగా తీసుకొని డిపో అభివృద్ధికై కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ సారయ్య, ఆఫీస్ సిబ్బంది, డ్రైవర్, కండక్టర్లు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ప్రత్యేక వ్యాక్సినేషన్లు



వాస్తవం : హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఆదేశానుసారం హుస్నాబాద్ పట్టణంలో గల 250 పడకల ఆసుపత్రిలో నిర్మాణ కార్మికుల పిల్లలకు ప్రత్యేక వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ నిర్వహించారు. వారికి టీకాల హిస్టరీ మరియు తప్పిపోయిన పిల్లలను గుర్తించి వాక్సినేషన్ చేసే విధంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రమేష్ రెడ్డి పాల్గొని పిల్లల వైద్యుల చేత వారికి హెల్త్ చెకప్ నిర్వహించారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ మైమున, హుస్నాబాద్ మండలం కన్స్ట్రక్షన్ సైట్‌లో గల గర్భవతులను మరియు బాలింతలను గుర్తించి వారికి టీకాలు మరియు ఆరోగ్య విద్య గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, ఏఎన్ఎంలు రాజమణి, ప్రేమలత మరియు తిరుమల ఆశ కార్యకర్త అంగన్వాడీటీచర్లుపాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ బంద్ పిలుపు సంపూర్ణం



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ పిలుపుమేరకుఈరోజు చెన్నూర్ నియోజకవర్గంలో జంగపల్లి సంజయ్ ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థలు సంపూర్ణంగా బందుకు సహకరించాయి ప్రైవేట్ మరియు గవర్నమెంట్ విద్య సంస్థలకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్లక్ష్యం వల్ల నీట్ పేపర్ లీకేజ్ తో 20 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు దీనికి పూర్తి బాధ్యత ప్రధాని నరేంద్ర మోదీ మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే భక్త రఫ్ చేయాలి అలాగే చనిపోయిన విద్యార్థులకు కోటి రూపాయలు నష్టపరిహారం చొప్పున వారి కుటుంబ సభ్యులకు అందజేయాలని డిమాండ్ చేస్తూ దేశరాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు శాంతి యుత నిరసన తెలుపుతూ ఉంటే కేంద్రం హోం శాఖ మంత్రి విద్యార్థులపై లాటీలు మరియు బస్పా వాయువులతో అరాచకం చేస్తూ పైశాచికా ఆనందం పొందుతున్న కేంద్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఇలాంటి పేపర్ లీగ్ జరగకుండా విద్య వ్యవస్థ మరింత పటిష్టంగా కావాలని కోరిన జంగపల్లి సంజయ్ ఎన్ ఎస్ యు ఐ. చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుపాతర్ల నాగరాజు , అంబటి శంకర్, చింతల శ్రీనివాస్,వీణ. ఖలీల్,లింగంపల్లి మహేష్, జాడి శ్రవణ్, చింతకింది ప్రశాంత్, అజయ్, సుశీల్, సతీష్, వెంకన్న, చెన్నూరి అజయ్, బడే నితీష్, శీలం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నెక్నాంపూర్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

వాస్తవం : రాజేంద్రనగర్

బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు వేడుకలను మణికొండ, నెక్నాంపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మణికొండ పైప్ లైన్ రోడ్డులో గల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కేటీఆర్ ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ వారు పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి



పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం

**వాస్తవం : రాజేంద్రనగర్**

షాద్ నగర్ లో బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ...ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు.బహదూర్ గూడ ప్రాంతంలో సుమారు 650 ఎకరాల భూసేకరణ తో రైతులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. 350 ఎకరాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములు లాక్కోవాలని చూస్తుందని విమర్శించారు. రైతులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర



మోడీ 12 సంవత్సరాల పాలనలో అమలవుతున్న ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవలు, విదేశాంగ వ్యవహారాలు, జాతీయ భద్రత తదితర రంగాలలో దేశం విశేష పురోగతి సాధించిందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమంలో కార్యకర్తలతో పాల్గొన్న మాగంటి సునీత గోపీనాథ్




**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అణిచివేతకు వ్యతిరేకంగా, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు , బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ దగ్గర చేపట్టిన నిరసన కార్యక్రమంలో కేటీఆర్ తో పాల్గొన్నారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్చార్జ్ మాగంటి సునీత గోపీనాథ్.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల కు చెందిన సీనియర్ నాయకులు,మాజీ కమిటీ సభ్యులు క్రియాశీలక సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ పౌరులను ఉగ్రవాదులంటారా?

**మోదీ నాయకత్వం వైఫల్యాల పుట్ట, దేశ ప్రజలు మేల్కోవాలి**

**వాస్తవం : చిగురుమామిడి**

బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను, నిరంకుశ పాలనను దేశ ప్రజలు ప్రశ్నిస్తే దేశ ద్రోహులంటున్నారు, ఉగ్రవాదులనే ముద్రవేస్తున్నారు.ఇది బీజేపీ ప్రభుత్వ చేతకాని తనమని దేశ ప్రజలు ఎక్కడికక్కడ ఆందోళనలు చేస్తున్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం,ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్ష నేతలు ప్రజా సంఘాలు యువత దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.దేశ రాజధాని ఢిల్లీతో పాటు అన్ని రాష్ట్రాల్లో ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు.నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై దేశ యువత ఈ నెల 20న 'ఛలో సంసద్ మార్చ్ ' కార్యక్రమానికి పిలుపునివ్వగా ఈ సందర్భంగా యువతపై బీజేపీ ప్రభుత్వం లాఠీ ఛార్జీ చేయించిన తీరుపై దేశ ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దేశ ద్రోహులుగా ఉగ్రవాదులుగా బీజేపీ నాయకులు ముద్ర వేస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు.బీజేపీ నేతలు తప్పులు చేస్తూ అక్ర మాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ స్వేచ్ఛగా తిరుగుతున్నారు.సామాన్య ప్రజలను మాత్రం అంక్షల పేరుతో కేసులు పెట్టి జైళ్లలో వేయిస్తున్నారు. ప్రధాని మోదీ నాయక త్వంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వ హయాంలో దేశంలో నిరు ద్యోగ సమస్య అధికమైందని, పెట్రోల్ డీజిల్ గ్యాస్,నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని,బీజేపీ నేతలు నాయకులు ప్రజల మధ్య విద్వేషాలు మత కల్లోలాలు సృష్టిస్తూ దాడులకు పాల్పడుతున్నారని,చట్టాల సవరణ పేరుతో సామాన్య, పేద ప్రజల బతుకులను రోడ్డుపాలు చేస్తూ వారి మరణాలకు కారణమవుతున్నారు. పౌరుల స్వేచ్ఛ ఉల్లంఘనలు బీజేపీ హయాంలోనే అధికమయ్యాయని ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు ప్రశ్నించడం పోరాడడం చేయకపోతే ప్రజలకు న్యాయం జరగదు దేశ ప్రజలు నిరంకుశ పాలనను ప్రశ్నించాల్సిందే.

### బీజేపీ పాలనలోనే దేశ ప్రగతికి విఘాతం..



శాంతియుతంగా ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారు.ప్రపంచ వ్యాప్తంగా పలు అంతర్జాతీయ సంస్థలు దేశ ప్రగతి,అభివృద్ధి నివేదికలను పరిశీలిస్తే ప్రధాని మోదీ బీజేపీ ప్రభుత్వంలోనే దేశ పురోగతి దిగజారిపోయింది.ప్రశ్నించే ప్రజలను అర్బన్ నక్సలైట్లు ఉగ్రవాదులని అక్రమ అరెస్టులు చేయిస్తున్నారు.నిరుద్యోగ సమస్యలు యువత భవిష్యత్‌కు చర్యలు తీసుకోవడంలేదు.ప్రయివేటు సంస్థల భద్రతపై ఉన్న శ్రద్ధ దేశ ప్రజలపై కేంద్ర ప్రభుత్వానికి లేదు.దేశ పౌరులు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారు.

**బోయిని బాబు**
**బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ**

### బీజేపీతో ప్రజాస్వామ్యానికి నష్టం...



బీజేపీ పాలనలోనే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది.బీజేపీ నేతలు తప్పులు చేస్తూ స్వేచ్ఛగా దేశంలో తిరుగుతున్నారు.నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రశ్నిస్తున్న యువతపై లాఠీ ఛార్జీ దాడులను ఖండిస్తున్నాం.కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే పౌరుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపాలి.ప్రశ్నించే వారు ఈ దేశ పౌరులే బీజేపీ నేతలు ఈ విషయాన్ని గ్రహించాలి. పేపర్ లీకుల కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలి అక్రమాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**బోయిని విజయ్ కుమార్**
**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు**

**చింతకానిలో పేకాట ముఠాపై**

# సీసీఎస్ ఉక్కుపాదం

**8 మంది అరెస్ట్.. రూ.5,430 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం ఒకరు పరారీ**



**వాస్తవం : కాటారం**

కాటారం మండలంలోని చింతకాని గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న ముఠాపై జిల్లా సీసీఎస్ పోలీసులు శుక్రవారం ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ ఘటనలో 8 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.5,430 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.మరో నిందితుడు పరారీలో ఉండగా, అతడి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు విశ్వసనీయ సమాచారం తో దాడి నిర్వహించారు. అరెస్టు చేసిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల కోసం కాటారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# మహోదయ పాఠశాలలో మెహందీ వేడుకలు

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలంలోని లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం మెహందీ కార్యక్రమం కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ఆషాఢ మాసంలో నిర్వహించే మెహందీ గోరింటాకు కార్యక్రమాన్ని విద్యార్థులు ఒకరికి ఒకరు చేతులకు, కాళ్లకు అలంకరించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఆనందోత్సవాన్ని వ్యక్తం చేశారు.ఈ గోరింటాకు అలంకరణ చిన్నా పెద్ద తేడా లేకుండా పెట్టుకోవచ్చు దీనివల్ల శరీరంలోని ఉన్న వేడిని తగ్గిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, కముటం స్వప్న, మెంగళి కవిత,ఇందూరి సౌమ్య, మునిర, తేజస్విని, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని జోగాపూర్ గ్రామంలోని వాగ్దేవి పాఠశాలలో మెహందీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోరింటాకుతో విద్యార్థిని విద్యార్థులకు అలంకించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధర్నా చౌక్‌కి కదిలిన పటాన్‌చెరు యువతరం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో**

**300కు పైగా వాహనాలతో భారీ ర్యాలీ**

**విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం**

**ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరమా**

**విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు**

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**వాస్తవం : పటాన్ చెరు**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ.. ప్రశ్నించిన వారిపై దమనకాండ కొనసాగిస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి లోకానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా శుక్రవారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులు, యువకులు ద్విచక్ర వాహనాలు, 300 పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. నీట్ వంటి కీలకమైన జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం మూలంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత కరువైందని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంలో న్యాయం చేయాలంటూ లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా శాంతియుత నిరసన ప్రదర్శనలు చేపడుతుంటే.. అత్యంత పాషవికంగా లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంత పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్





ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య సురక్షితవాతావరణాన్ని కల్పించాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**పుల్కల్ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన**

**వాస్తవం : అందోలు**

విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం కల్పించడానికి సంబంధిత అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.శుక్రవారం కలెక్టర్ పుల్కల్ మండలంలో పర్యటించి మండల కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,బస్వాపూర్ పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించారు. ముందుగా బస్వాపూర్ పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన కలెక్టర్, నూతనంగా నిర్మించిన పి హెచ్ సి భవనాన్ని పరిశీలించారు. భవనాన్ని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,త్వరగా మంత్రి చేత ప్రారంభించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు.అనంతరం పుల్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పాఠశాల ఆవరణ, డార్మిటరీ, తరగతి గదులు, స్టోర్‌రూమ్, వంటశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తని



ఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఈగలు, దోమలు పెరగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా పరిశుభ్రతను పాటిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు. 6వ తరగతి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్, వారితో పాఠ్యాంశాలను చదివించి అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు నోట్‌బుక్‌లను అందజేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వారికి ఉద్బోధించారు. కలెక్టర్ వెంట ఆయా కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, ఎం ఈ ఓ, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేటలో ఘనంగా**

## కేటీఆర్ జన్మదిన వేడుకలు



**వాస్తవం : ఆందోల్**

టిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ 50 వ పుట్టిన రోజు సందర్భంగ జోగిపేట పట్టణంలోని హనుమాన్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులు జన్మదిన వేడుక లు క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహిం చారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి నాగభూషణం టిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం అధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ బంగారు తెలంగాణ సాధనకు తెలంగాణ అభివృద్ధి కృషి కొరకు భగవంతుడు అయనకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ప్రార్తిస్తున్నామన్నారు. కేటీఆర్వొంటే తెలంగాణ సమాజం ఉందని వచ్చేది కెసిఅర్ సారథ్యంలో ని టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రజలకు మరెన్నో మెరుగైన సేవలు అందించే శక్తి సామర్థ్యం గల నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బిర్ల శంకర్, పుర్ర సంతోష్, ఆకుల శంకర్, యండి గొరే, పోలీస్ శంకర్ రావు, పరిపూర్ణం, రఫిక్, నారాయణ, ముస్లపుర్ క్రిష్ణ పాల్గొన్నారు

# సర్వే నంబర్ 697 భూమిపై సమగ్ర విచారణ జరిపించాలి

**ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ డిమాండ్**

**వాస్తవం : ఎల్కతుర్తి**

ఎల్కతుర్తి గ్రామ శివారు ఇందిరానగర్‌లోని సర్వే నంబర్ 697 భూమిపై వెంటనే సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్, గ్రామస్తులు పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సర్వే నంబర్ 697లోని భూమి ప్రభుత్వ భూమా లేదా పట్టా భూమా అనే విషయాన్ని గ్రామ ప్రజల సమక్షంలో స్పష్టం చేయాలి.అధికారుల ఆలస్యం వల్ల కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి దశలవా



రీగా భూమిని విక్రయిస్తున్నాడు. అధికారులు స్పందించేలోపే మొత్తం భూమి అమ్ముడుపోయే ప్రమాదం ఉంది. ఇదే సర్వే నంబర్‌లో భార్యాభర్తల పేర్లపై (1.15 గుంటలు, 0.12 గుంటలు, 1.13 గుంటలు) పట్టాలు నమోదు చేసుకున్నారని, అలాగే వారు ఎస్సీ వర్గానికి చెందకపోయినప్పటికీ ఎస్సీగా కుల ధ్రువీకరణ పొందారనే ఆరోపణలు ఉన్నాయి. వీటిపై నిష్పక్షపాత విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అధికారులు వెంటనే స్పందించి ఈ వివాదానికి ముగింపు పలకకపోతే, సదరు వివాదాస్పద భూమిని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలుగా పంపిణీ చేసేందుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని అడ్డూరి అనిల్ మాదిగ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గొల్లమందల చరణ్ మాదిగ, మండల సీనియర్ నాయకులు బొంకూరి సదనందం మాదిగ, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల కొమురయ్య మాదిగ, మైస పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# వైద్య విద్యలో వ్యాపార మాయాజాలం

## నకిలీ సర్టిఫికెట్ల మాఫియా కోరల్లో ప్రజారోగ్యం!



డా. సూర్యదేవర రామకృష్ణ
9490754169

తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఏటా లక్షలాది మంది విద్యార్థులు డాక్టర్ కావాలనే కంటిపాపలాంటి కలలతో అడుగులు వేస్తున్నారు. కానీ, నేటి పోటీ ప్రపంచంలో ఎంబీబీఎస్ సీటు సాధించడం గగన కుసుమంగా మారింది. ప్రభుత్వ కళాశాలల్లో తీవ్రమైన పోటీ, ప్రైవేట్ మెడికల్ యాజమాన్యాల ఫీజుల దోపిడీ కోట్ల రూపాయలకు చేరడంతో సాధారణ, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల ఆశలు అడియాసలవుతున్నాయి. ఈ క్రమంలోనే, వైద్య రంగానికే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలైన ఆయుర్వేద, హోమియోపతి, నేచురోపతి వంటి కోర్సుల వైపు విద్యార్థులు మళ్లుతున్నారు. బిఎన్వైఎస్ , బిఎఎమ్ఎస్ , బిహెచ్ఎమ్ఎస్ వంటి ఆల్టర్నేటివ్ మెడిసిన్ కోర్సుల వైపు మొగ్గు చూపడం సహజంగానే జరుగుతున్న ఒక వృత్తి పరమైన ఎంపిక. అయితే, ఇదే డిమాండ్‌ను, విద్యార్థుల అస్సలు ఆరాటాన్ని ఆసరాగా చేసుకుని ఒక సమాంతర నకిలీ వ్యవస్థ రంగంలోకి దిగడం తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. నకిలీ సర్టిఫికెట్ల మాఫియా ఈ రంగాన్ని కోరలతో చుట్టేస్తూ ప్రజారోగ్యాన్ని తీవ్రమైన ముప్పులోకి నెడుతోంది.

### డిమాండ్ పెరిగిన కొద్దీ విచ్చలవిడిగా మోసాలు!

జాతీయ స్థాయిలో ఆయుష్ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో బిఎఎమ్ఎస్, బిహెచ్ఎమ్ఎస్ కోర్సులు, రాష్ట్ర స్థాయిలో నేచురోపతి బోర్డుల పరిధిలో బిఎన్వైఎస్ కోర్సులు కొనసాగుతాయి. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు తప్పనిసరిగా సంబంధిత రాష్ట్ర, జాతీయ రిజిస్ట్రేషన్ బోర్డుల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే వారికి వైద్య ప్రాక్టీస్ చేయడానికి చట్టబద్ధమైన అధికారిక అనుమతి లభిస్తుంది. కానీ, ఈ నమోదు ప్రక్రియలోనే అసలైన లొసుగులు, అవినీతి అక్రమాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. కొన్ని దళారీ ప్రైవేట్ శిక్షణా సంస్థలు, నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకున్న ఏజెంట్లు స్వల్పకాలిక డిప్లొమా కోర్సులను చూపించి, వాటిని పూర్తి స్థాయి డిగ్రీలుగా మార్చి చెలామణి చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అయితే ఏకంగా ఉనికే లేని ముఠాలు, బోర్డుల పేర్లతో నకిలీ డాక్యుమెంట్లు, డిగ్రీ పట్టాలు జారీ చేస్తూ కోట్లు వెనకేసుకుంటున్నాయి. ఇలాంటి దొంగ సర్టిఫికెట్లు పొందిన వ్యక్తులు గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల శివారు ప్రాంతాల్లోనూ పెద్ద పెద్ద క్లినిక్‌లు తెరిచి, తమను తాము నిపుణులైన నమోదిత వైద్యులుగా చలామణి చేసుకుంటున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వ్యాపారం విస్తరిస్తున్నారు.

### వ్యవస్థాగత లొసుగులు ఎక్కడ ఉన్నాయి?

ఈ దందా మొత్తం ఎలా సాగుతోందో నిశితంగా పరిశీలిస్తే మూడు ప్రధానమైన వ్యవస్థాగత లొసుగులు స్పష్టంగా కనిపిస్తాయి. మొదటిది ధ్రువీకరణలో కొరవడిన పారదర్శకత అనేక రాష్ట్రాల్లో నేచురోపతి, హోమియోపతి బోర్డులకు తగినంత సిబ్బంది, ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలు లేవు. దీంతో సర్టిఫికెట్ల ధ్రువీకరణ మాన్యువల్‌గా, అత్యంత నెమ్మదిగా జరుగుతోంది. ఈ ఆపారమైన ఆలస్యమే అక్రమార్కులకు కొండంత అవకాశంగా మారుతోంది. రెండవది కేంద్ర, రాష్ట్ర బోర్డుల మధ్య సమన్వయ లోపం ఒక రాష్ట్రంలో గుర్తింపు లేని, చెల్లుబాటు కాని కోర్సును మరొక రాష్ట్రంలో చెల్లుబాటు అవుతున్నట్లు చూపించే మోసాలు విచ్చలవిడిగా వెలుగులోకి వస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర డేటాబేస్‌లు ఒకదానితో ఒకటి అనుసంధానం కాకపోవడం వల్ల ఒకే వ్యక్తి బహుళ నకిలీ నమోదులు పొందేందుకు అడ్డదారులు సులువవుతున్నాయి. మూడవది చట్టాల నిరసన, శిక్షల తీవ్రత లోపించడం నకిలీ సర్టిఫికెట్లతో దొరికిపోయిన వారిపై నమోదయ్యే కేసులు చాలావరకు బలహీనమైన చట్టాల వల్ల చిన్న చిన్న జరిమానాలతో ముగిసిపోతున్నాయి. లేదా సాక్ష్యాధారాల కొరతతో కేసులను నీరుగారుస్తున్నారని న్యాయ నిపుణులు వాపోతున్నారు. కఠినమైన శిక్షలు లేకపోవడమే ఈ మాఫియాకు కొండంత ధైర్యాన్నిస్తోంది.

### ఎలా పనిచేస్తోంది ఈ ఏజెంట్ల వికృత నెట్‌వర్క్?

క్షేత్రస్థాయిలోని పరిశోధనల్లో బయటపడిన సత్యాల ప్రకారం, ఈ నకిలీ దందా ఒక పక్కా వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లా సాగుతోంది. మొదటి అంచె (దళారులు) గ్రామీణ ప్రాంతాల్లో, చిన్న పట్టణాల్లో తక్కువ ఖర్చుతో, త్వరగా డాక్టర్ కావచ్చు అంటూ ప్రకటనలతో అమాయక విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆకర్షించే దళారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తుంటారు. రెండో అంచె (శిక్షణా కేంద్రాలు) ఎలాంటి ప్రయోగశాలలు, ఆసుపత్రులు లేకపోయినా నామమాత్రపు తరగతులు నిర్వహించి, పరీక్షల పేరుతో పెద్ద తతంగమే నడిపి సర్టిఫికెట్లు జారీ చేసే నకిలీ శిక్షణా సంస్థలు ఇక్కడ ఉంటాయి. మూడో అంచె (సాంకేతిక మోసగాళ్లు) ఈ నకిలీ సర్టిఫికెట్లను అధికారిక నమోదుగా చూపించేందుకు నకిలీ ముద్రలు, నకిలీ వెబ్‌సైట్లు, క్యూఆర్ కోడ్లను సృష్టించే సాంకేతిక దొంగలు వెనుక ఉండి నడిపిస్తుంటారు. ఈ మొత్తం చైన్ కోట్లాది రూపాయల టర్నోవర్‌తో అనధికారికంగా దరా ్జగా సాగుతోందని అధికార వర్గాలు సైతం అంగీకరిస్తున్నాయి.

### ప్రజారోగ్యంపై పడుతున్న కోలుకోలేని దెబ్బ!

నకిలీ సర్టిఫికెట్లతో వైద్యం చేసే అర్హత లేని వ్యక్తులు, కనీస ప్రాథమిక జ్ఞానం లేకుండానే శక్తివంతమైన స్టెరాయిడ్లు,

**తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఏటా లక్షలాది మంది విద్యార్థులు డాక్టర్ కావాలనే కంటిపాపలాంటి కలలతో అడుగులు వేస్తున్నారు. కానీ, నేటి పోటీ ప్రపంచంలో ఎంబీబీఎస్ సీటు సాధించడం గగన కుసుమంగా మారింది. ప్రభుత్వ కళా శాలల్లో తీవ్రమైన పోటీ, ప్రైవేట్ మెడికల్ యాజమాన్యాల ఫీజుల దోపిడీ కోట్ల రూపాయలకు చేరడంతో సాధారణ, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల ఆశలు అడియాసలవుతు న్నాయి. ఈ క్రమంలోనే, వైద్య రంగానికే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలైన ఆయుర్వేద, హోమియోపతి, నేచురోపతి వంటి కోర్సుల వైపు విద్యా ర్థులు మళ్లుతున్నారు. బిఎన్వైఎస్ , బిఎఎ మ్ఎస్ , బిహెచ్ఎమ్ఎస్ వంటి ఆల్టర్నే టివ్ మెడిసిన్ కోర్సుల వైపు మొగ్గు చూప డం సహజంగానే జరుగుతున్న ఒక వృత్తి పరమైన ఎంపిక. అయితే, ఇదే డిమాం డ్‌ను, విద్యార్థుల అస్సలు ఆరాటాన్ని ఆసరాగా చేసుకుని ఒక సమాంతర నకిలీ వ్యవస్థ రంగంలోకి దిగడం తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.**



అలోపతి మందులను సూచిస్తున్నారు. దీనివల్ల రోగుల వికటించి ప్రాణాలు కోల్పోవడం, లేదా అవయవాలు విఫలమవడం వంటి అనేక దురదృష్టకర సంఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నాం. ముఖ్యంగా అర్హత కలిగిన వైద్యులు అందుబాటులో లేని మారుమూల గ్రామాల్లో ఈ క్వాక్‌లు దేవుళ్లలా నటిస్తూ ప్రజల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిగత మోసం మాత్రమే కాదు, దేశ ప్రజారోగ్య వ్యవస్థ ప్రాథమిక పునాదులనే దెబ్బతీసే తీవ్రమైన నేరం.

### పరిష్కారం దిశగా అడుగులు ఏవి?

ఈ సమస్యను ఏదో ఒక చిన్న చర్యతో తుడిచిపెట్టడం సాధ్యం కాదు. సత్వర, సమగ్ర చర్యలు చేపట్టినప్పుడే దీనికి అడ్డుకట్ట పడుతుంది. నకిలీ వైద్యుల దందాను అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడటానికి సమగ్ర సంస్కరణలు తక్షణమే చేపట్టాల్సిన అవసరం ఉంది. దీనికోసం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రిజిస్ట్రేషన్ బోర్డులను ఒకే జాతీయ డిజిటల్ డేటాబేస్‌తో అనుసంధానించాలి. అలాగే, ప్రతి వైద్యుని ధ్రువీకరణ పత్రంపైన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని తప్పనిసరి చేసి, సులువుగా తనిఖీ చేసే సౌకర్యం కల్పించాలి. నకిలీ డాక్టర్లతో పాటు వారికి అక్రమ సర్టిఫికెట్లు ఇచ్చే నకిలీ సంస్థలపై కఠినమైన నాన్-బెయిలబుల్ చట్టాల కింద కేసులు నమోదు చేసి శిక్షించాలి. దీంతో పాటు గుర్తింపు పొందిన కళాశాలలు, కోర్సుల వివరాలపై విద్యార్థులకు, ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పుడే ఈ మాఫియాకు పూర్తిగా చెక్ పెట్టవచ్చు. అదే సమయంలో, మూల కారణమైన మెడికల్ సీట్ల కొరత, విపరీతమైన ఫీజుల నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి. సీట్ల సంఖ్యను పెంచడం, ప్రైవేట్ కళాశాలల దోపిడీని అరికట్టడం, ఆల్టర్నేటివ్ మెడిసిన్ కోర్సులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే విద్యార్థులు సరైన మార్గంలో వైద్య సేవల్లోకి రాగలుగుతారు. ఈ మొత్తం సమస్య ఏ ఒక్క ప్రభుత్వానిదో, రాజకీయ పార్టీదో కాదు. ఇది దశాబ్దాలుగా పేరుకుపోయిన నియంత్రణ వైఫల్యం. పాలకులు, విద్యా సంస్థలు, న్యాయ వ్యవస్థ, సమాజం కలిసికట్టుగా పోరాడకపోతే నమ్మకంతో ప్రాణాలు కాపాడమని వచ్చే సామాన్యుడు ఈ నకిలీ వైద్యుల చేతుల్లో బలైపోతూనే ఉంటాడు!

---

# అభివృద్ధిపై ఆరాటమా? ఆధిపత్య పోరాటమా?

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సమన్వయలోపం







**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**

“ఒకే ఊరికి చెందిన ముగ్గురు వ్యక్తులు మంచివారనిపించుకోవాలనే ఆరాటంతో పోటీపడుతున్నారు. తమలో ఎవరికి ఎక్కువ ప్రజాదరణ ఉందో తెలుసుకునే ప్రయత్నంలో ఓరోజు ఎవరికివారే పోటాపోటీగా విందు ఏర్పాటుచేసి అందర్నీ ఆహ్వానించారట.. ఊరందరూ వస్తే ఆహారం సరిపోకపోతే తనకు చెడ్డపేరు వస్తుందనే భయంతో వారు ముగ్గురూ ఎవరికివారే ఊరందరికీ సరిపోయేటంత ఆహారం తయారు చేయించారంట... ఒకే సారి మూడుచోట్ల విందుభోజనాలు చేసే పరిస్థితి లేకపోవడంతో ఊరి జనమంతా అయోమయంలో పడ్డారంట.. ఆ ఊర్లో ఉన్న జనమంతా తన విందుకే వస్తారనే ధీమాతో ఊరందరికీ సరిపోయేటంతగా ఆహారం తయారు చేయించిన ముగ్గురూ తమపై ప్రజలకున్న ప్రేమెంతో ఇప్పుడు తెలిసిపోతుందని ఆదుర్దాగా ఎవరికివారే ఎదురు చూస్తూ ఉన్నారంట .. తీరా ఆ ఊర్లోని వారందరూ ఎక్కడో ఒకచోట మాత్రమే తినడంతో ఆ మూడుచోట్లా రెండొంతుల చొప్పున ఆ రుచికరమైన విందు భోజనం వృథాగా పారేయాల్సిన దుస్థితి తలెత్తిందట.” సరిగ్గా ఈ కథలో పరిస్థితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ముగ్గురు మంత్రుల ఉమ్మడి జిల్లాగా ప్రత్యేకత చాటుకున్న ఈప్రాంతంలో అభివృద్ధి సంగతెలాగున్నా ఆ పేరు తమకే దక్కాలనే ఆరాటంలోనే తేడాలొస్తున్నాయని సామాజికవేత్తలు, రాజకీయ పరిశీలకులు చెప్తున్నమాట. ఆ ఆరాటంలోనే ముగ్గురు రాష్ట్ర మంత్రుల పర్యటనల హడావుడి జిల్లాలో అధికార యంత్రాంగాన్ని ఊపిరి తీసుకోలేనంతగా ఇబ్బందులు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సీతారామ ఎత్తిపోతల పథకంపై పరిశీలనలు, సమీక్షల కోసం ముగ్గురు మంత్రులు చేసిన పర్యటనలే ఈ తీరుకు నిదర్శనంగా విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వరుసగా సాగుతున్న మంత్రుల పర్యటనలతో సాధారణమైన పరిపాలనా వ్యవహారాలను చక్కదిద్దడం జిల్లా అధికార యంత్రాంగానికి కష్టంగా మారిందని కొందరు ఉన్నతాధికారులు ‘జనోదయ ప్రతినిధి’ వద్ద తమ ఆవేదన వెలిబుచ్చారు. తమ ఇబ్బందుల కంటే కూడా రోజువారీగా చేయాల్సిన పనులు పక్కకు పోతూ ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులేర్పడ్డాయని విశ్లేషిస్తున్నారు. మరోవైపు ద్వితీయ శ్రేణి నాయకులకు కూడా మంత్రుల వరుస పర్యటనలతో ఆర్థికపరమైన భారం పెరుగుతోందనేది నిష్ఠురసత్యం. మంత్రులు పోటాపోటీగా పర్యటనలు చేస్తుంటే వారి ముందు బల ప్రదర్శన కోసం తమ మందీమార్బలంతో ఆ మంత్రులను అనసరించేందుకు తమ కార్యకర్తలను పోగేయడం నాయకులకు ఖర్చుతో కూడుకున్న పనిగా మారింది. ఈ పరిస్థితుల్లో ఆర్థికంగా భారం పెరిగిపోతోంది. ఈ ఆర్థిక భారం కారణంగానే మంచి నాయకులు కూడా తట్టుకోలేక, దొడ్డిదారిలో అక్రమంగా సంపాదించేలా ప్రయత్నాలు చేస్తున్నారు. డబ్బులతోనే రాజకీయం చేయాల్సిన ఈ పరిస్థితుల్లో సహజంగానే అక్రమార్కులదే పైచేయిగా మారుతోంది. మంత్రులు ప్రజలకు, తమ కార్యకర్తలకు అందుబాటులోనే ఉండటం మంచి విషయమే ఐనప్పటికీ ఆధిపత్య పోరాటం మరీ శృతిమించకుండా, కింది స్థాయి కేడర్ పై ఆర్థికభారం పడకుండా చూసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. ఓవైపు పరిపాలనా యంత్రాంగం, మరొక వైపు కార్యకర్తలకు, ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత కూడా మంత్రుల పైనే ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

**మ్మడి ఖమ్మం జిల్లాలో ఉందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ముగ్గురు మంత్రుల ఉమ్మడి జిల్లాగా ప్రత్యేకత చాటుకున్న ఈప్రాంతంలో అభివృద్ధి సంగతెలాగున్నా ఆ పేరు తమకే దక్కాలనే ఆరాటంలోనే తేడాలొస్తున్నాయని సామాజికవేత్తలు, రాజకీయ పరి శీలకులు చెప్తున్నమాట. ఆ ఆరాటంలోనే ముగ్గురు రాష్ట్ర మంత్రుల పర్యటనల హడావుడి జిల్లాలో అధికార యంత్రాం గాన్ని ఊపిరి తీసుకోలేనంతగా ఇబ్బందులు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సీతారామ ఎత్తిపోతల పథకంపై పరిశీల నలు, సమీక్షల కోసం ముగ్గురు మంత్రు లు చేసిన పర్యటనలే ఈ తీరుకు నిదర్శ నంగా విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వరుసగా సాగుతున్న మం త్రుల పర్యటనలతో సాధారణమైన పరి పాలనా వ్యవహారాలను చక్కదిద్దడం జిల్లా అధికార యంత్రాంగానికి కష్టంగా మారిందని కొందరు ఉన్నతాధికారులు ‘జనోదయ ప్రతినిధి’ వద్ద తమ ఆవేదన వెలిబుచ్చారు.**

# హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ కవచం

## ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా ధరించండి

**వాస్తవం, గోదావరిఖని, జూలై, 24.**

రామగుండం పోలీస్ కమిషనరేట్,పెద్దపల్లి జోన్,గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ,ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు జరిమానాలు విధించడమే లక్ష్యంగా పని చేయడం లేదని, ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడడమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అలాగే కార్లు,ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో లేదా ఇతర మార్గాల్లో,గల్లీల్లో తిరిగితే హెల్మెట్ అవసరం లేదు ,చిన్న దూరానికి వెళ్తే హెల్మెట్ పెట్టుకోనవసరం లేదు" వంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రమాదం ఎక్కడ, ఎప్పుడు జరుగుతుందో ఎవరూ చెప్పలేరని,చిన్న దూరం ప్రయాణం లోనూ ప్రాణాంతక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే ప్రమాదాల్లో తలకు తీవ్రగాయాలు కావడంతో పాటు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోతున్నాయనన్నా రు.ట్రాఫిక్ నిబంధనలు నగరంలోని ప్రధాన రహదారులకే కాకుండా ప్రతి రహదారి,ప్రతి వీధిలో సమానంగా అమలులో ఉంటాయని స్పష్టం చేశారు.జరిమానాల భయంతో అయినా హెల్మెట్ ధరించే అలవాటు



చేసుకుంటే చివరకు అదే వారి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు.పాల ప్యాకెట్ తీసుకురావడానికి, సమీప దుకాణానికి వెళ్లడానికి లేదా చిన్న పని కోసం మాత్రమే వెళ్తున్నామని భావించి హెల్మెట్ ధరించకుండా ప్రయాణించ వద్దని సూచించారు.ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు కూడా రక్షణగా నిలుస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలి.ప్రజల ప్రాణాలను కాపాడటమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల బంద్‌కు

# మద్దతుగా ఐసా నిరసన

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్



**వాస్తవం : కాటారం**

దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన నిరసనల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపునకు మద్దతుగా శుక్రవారం కాటారం మండల కేంద్రంలో ఐసా నాయకులు, విద్యార్థులు బంద్‌లో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో నిరసన చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఐసా జిల్లా కార్యదర్శి బంధు సుజాత మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌పై కేంద్ర ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు.అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటన కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 కోటి నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు లవన్, దీపక్, విఘ్నేష్, విష్ణు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా నిలిచే నాయకుడు కేటీఆర్

## దాస్యం వినయ్ భాస్కర్

**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా**

భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని కాజీపేటలోని ఫాతిమా జంక్షన్ సమీపంలోని హౌస్ ఆఫ్ జాయ్‌లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కేటీఆర్, బీఆర్ఎస్ అండగా నిలుస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యల నేపథ్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలకు దూరంగా ఉండి సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చిన్నారులకు ఆట వస్తువులు, వృద్ధులు, దివ్యాంగులకు పండ్లు, మున్సిపల్ కార్మికులకు చీరలు, చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేయడంతో పాటు యువకులు రక్తదాన శిబిరాలు నిర్వహించారని వివరించారు. తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, ఐటీ రంగంలో తెలంగాణకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన యువ నాయకుడిగా కేటీఆర్ యువతకు



ఆదర్శమని కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు పేదలు, అన్యాయానికి గురైన వారి తరఫున ప్రతిపక్షంలోనూ నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు కేటీఆర్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో గులాబీ శ్రేణులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నాయని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు.

## వేయి స్తంభాల ఆలయంలో

# త్రయాహ్నిక దీక్షా ప్రారంభం



**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా :** హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల ఆలయంలో మూడు రోజుల త్రయాహ్నిక దీక్షా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. మంత్రి కొండా సురేఖ, కమిషనర్ హాసుమంతరావు ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, నవగ్రహారాధన, కలశస్థాపన, రుద్రాభిషేకం, పూర్ణాహుతి వంటి విశిష్ట వైదిక కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో వేదమంత్రాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ మూడు రోజుల పాటు వివిధ ధార్మిక కార్యక్రమాలు కొనసాగనున్నాయని అర్చకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం విజయవంతం కావాలని భక్తులు ప్రార్థనలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాట్లు నిర్వహించబడ్డాయి.

# విద్యార్థులపై లాఠీలు కాదు



## దోషులపై చర్యలు తీసుకోండి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి ప్రధాని క్షమాపణ చెప్పాలి

**వాస్తవం : ఆత్మకూర్, జూలై 24**

నీట్ పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారంపై న్యాయం కోరుతూ శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీలో పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి అధ్యక్షుడు కలకోటి మహేందర్, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజి రజనీకాంత్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, అసలు దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం నిరసన తెలుపుతున్న విద్యార్థులపైనే లాఠీలు ఎత్తడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన శాంతియుత నిరసన హక్కును పోలీసు బలంతో అణచివేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని, ప్రధాని నరేంద్ర మోడీ దేశ విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌తో ప్రభుత్వం చర్చలు జరిపి దీక్షను విరమింపజేయాలని, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో వెంటనే చర్చలు ప్రారంభించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన ఉద్యమానికి ప్రజాసంఘాలు అండగా నిలుస్తాయని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల ఆందోళనలకు పరిష్కారం చూపాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకుడు మిరియాల కుమార్ యాదవ్, గోల్కొండ బుచ్చన్న, పెరుమాండ్ల చక్రపాణి, మాదాసి నవీన్, జన్ను సాంబయ్య, మంద సూరయ్య, మాదాసి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## బార్ కౌన్సిల్ సభ్యుడు సహోదర్ రెడ్డికి సన్మానం



**వాస్తవం : వరంగల్ ఉమ్మడి జిల్లా :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను హనుమకొండలోని బీఆర్ఎస్ లీగల్ సెల్ కార్యాలయంలో అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి న్యాయవాదులు, పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేస్తూ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, యువత సంక్షేమం కోసం కేటీఆర్ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం. సహోదర్ రెడ్డిని పార్టీ తరఫున ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ విజయం న్యాయవాదులు చూపిన విశ్వాసానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జి. శివరాజ్, మర్రి యాదవ రెడ్డి, వద్దిరాజు గణేష్, టీ. శ్యామ్ సుందర్ రావు, అబ్దుల్ నబి, ఎం. రంజిత్, వసంత్ యాదవ్, శ్రీరామ్ కిరణ్, నాయిని రవి, చెన్నూరి రమేష్, పి. ప్రవీణ్ కుమార్, ఎం.కే. అంబేద్కర్, బొల్ల నాగరాజు, వేణు పటేల్ పాల్గొన్నారు.




Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Cell No - 8074124190 Editor : MANASANI KRISHNA REDDY